సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,5 మే 2024




# వన్నెచింతలపూడిలో ఆనందరావు ప్రచారం





**అమలాపురం, మేజర్ న్యూస్ :** టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు శనివారం వన్నెచింతలపూడిలో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ నక్క రాజారత్న ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగవాణి కృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నడుంపల్లి అర్జున వర్మ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నడింపల్లి రామరాజు, భూపతిరాజు త్రిమూర్తులురాజు, నడుంపల్లి వెంకటపతిరాజు, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దంతులూరి వాసురాజు, జనసేన పార్టీ నాయకులు జలదాని బాబి, యర్రం శెట్టి చక్రవర్తి, టిడిపి నాయకులు పోతాబత్తుల సోమేష్, పరమట సురేష్, బిజెపి నాయకులు బుచ్చిరాజు, పాలాటి బాలయోగి, వెంకటేశ్వర్లరాజు, మంతెన వెంకట సుబ్బరాజు, భూపతిరాజు సురేష్, నడింపల్లి వాసు, వంశి, దుర్గారావు, బాల పాల్గొన్నారు. అనంతరం సుమారు 70 మంది వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ముంగండ వెంకట్రావు, మోర్త బాలాజీ, మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్, పరమట ఉదయ్ కుమార్, గేద్దం శ్రీనివాసరావు, పి.సుధీర్, పిల్లి వెంకట్రావు తోపాటు అధిక సంఖ్యలో పార్టీలో చేరారు.

# చంద్రబాబుకు ఘన స్వాగతం

## పోటెత్తిన జనసేన, టీడీపి, బీజేపీ శ్రేణులు.. ప్రజాగళం,రోడ్ షో, సూపర్ సక్సెస్









**కాకినాడ,మేజర్న్యూస్ :**కాకినాడ నగరంలో టీడీపి అధినేతచంద్రబాబు నిర్వహించినరోడ్షో, ప్రజాగళం సభకు ప్రజలు పోటెత్తారు. తొలుత హెలిపాడ్ ద్వారా కాకినాడ రూరల్ నియోజకవర్గం తూరంగి గ్రామానికి 6.10 నిమిషాలకు చంద్రబాబు నాయుడు చేరుకొన్నారు. చంద్రబాబుకు కూటమి కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్ , కాకినాడ ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు లు (నానాజీ) ఘన స్వాగతం పలికగా, అక్కడ నుండి జనసేన,టిడిపి, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు కూటమి అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబు నేతృత్వంలో తూరంగి నుంచి అన్నమ్మఘాటీ మీదుగా కాకినాడ సంత చెరువు సభాస్థలానికి రోడ్షో ప్రాంతాలు అన్ని జనసంద్రంగా మారింది. చంద్రబాబు వాహనంలో నిల్చొని ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందు సాగారు. డీజే చప్పులు,బాణ సంచి మోతాలు, యువత, అభిమానుల కేరింతలతో రోడ్ షో అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు కూటమి ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ టిడిపి కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, టిడిపి నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# మహా శక్తి పథకంతో మహిళాలకు అధిక ప్రయోజనం

## - పాటి చలపతి ఆధ్వర్యంలో మహిళలచే చంద్రన్నకు పాలాభిషేకం

**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రవేశపెట్టిన మేనిపెస్టోలో మహాశక్తి పథకాలతో మహిళాలకు అధిక ప్రయోజనం చేకూరుతుంది అని టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి అన్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు మహిళలు ఎంతగానో ఆకర్షితులై అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి నాయకత్వంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి చిత్రపటానికి మహిళలందరూ శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ మహిళల కోసం కూటమి ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలతో మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని, ప్రత్యేకించి 18 ఏళ్ళ నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు ఆడబిడ్డా నిది కింద నెలకు 1500, తల్లికి వందనం పేరిట ఎంత మంది పిల్లలు చదువు కున్న వారందరికీ ఒకొక్కరికి 15000రూపాయలు సహాయం,దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ 100 శాతం రాయితీతో ఆర్టీసీ సేవలను అందించడం జరుగుతుందని, టిడిపితోనే మహిళా సాధికారత సాధ్యమని ఆయన అన్నారు. టిడిపి ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో సంక్షేమపథకాలుఅందాయనిఅన్నారు.

చంద్రబాబు ప్రారంభించిన డ్వాక్రా సంఘం నేడు విస్తరించిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు అండగా నిలుస్తాయని, ప్రతిఒక్కరు ఆలోచించి అభివృద్ధి చేసే కూటమికి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మువ్వా ఈశ్వరమ్మ, మాదినేని లక్ష్మి, దుద్దుకూరి వెంకటరావమ్మ, సగుర్తి పుణ్యవతి, దాడి సుజాత, నల్లజాల జయమ్మ, సగుర్తి కరుణ, దుద్దుకూరి పద్మ, దుందుకూరు రవణమ్మ, దాడి రాజమ్మ, దాడి శ్రీదేవి, ధనలక్ష్మి గంప, సావిత్రి గంప, విజయ లంక, లక్ష్మి చెకింగుల, పద్మ కరి, నర్సమ్మ దాడి, రంగమ్మ దాడి మహేశ్వరి, తంగేళ్లపల్లి లలిత కుమారి, చెకింగుల పద్మ, అనుగోజు శేషారత్నం, బొల్లా రమాదేవి, ఎల్లంకి పద్మ, దాడి దేవి, దాడి పెద్దదేవి, బోలుసు శ్రీలక్ష్మి, దాడి కమలమ్మ, అరుణ, దాడి వెంకటమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

## వాడవాడలా వైఎస్ఆర్ ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వైయస్సార్ పార్టీ నాయకులు కోనేటి పెద్దకాపు, అలీ పాపా, నూకరాజుల ఆధ్వర్యంలో గడచిన నాలుగు రోజుల నుండి చందుర్తి గ్రామంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వైయస్సార్ పార్టీ విజయానికి సైనికుల వలె పనిచేస్తూ చందుర్తి వివిధ వార్డులలో కార్యకర్తలు నాయకులు గడపగడపకు తిరుగుతూ పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాధానికి, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్కి మీ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ముద్రించి జగన్మోహన్ రెడ్డి పార్టీకి అఖండ విజయాన్ని అందివ్వాలని వాడవాడలా ఎన్నికల ప్రచారం కోనేటి పెద్దకాపు ఆధ్వర్యంలో జోరుగా నిర్వహిస్తున్నారు. అలాగే తాటిపర్తి సర్పంచ్ కట్ట బుల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ దాసం వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటా వైయస్సార్ ప్రచారం జోరు అందుకుంది. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పినకా కోటన్న, మిరియాల భీమరాజు, రేజాకాల నాగేశ్వరరావు, తంగేళ్ల నాగబాబు, గంట్రేటి నూకరాజు, వల్లూరి ఏసుబాబు, పిల్ల సూరయ్య, దాసరి శ్రీను, పిల్లా బుల్లి బాబ్జి, గారపాటి బుజ్జి, గారపాటి సత్తిబాబు, నేమాని ఆదివిష్ణు, దాసం వీరబాబు, నాగిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏరియా ఆసుపత్రిలో పేషెంట్ అటెండర్ హాల్ - వంట షెడ్డు ఏర్పాటు






**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ఏరియా ఆసుపత్రి నందు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేషెంట్ అటెండర్ హాల్ – వంట షెడ్డును శనివారం ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం.వి. కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు ఏరియా ఆసుపత్రి నందు ఎస్ఎస్ అండ్ సి, ఈజడ్ఈ సాఫ్ట్వేర్ గ్రూపు టీం, సీఎస్ఆర్ సపోర్టింగ్ పార్టనర్స్, సామరిటన్ స్వచ్ఛంద సంస్థలు సుమారు రూ.6.90 లక్షలు వెచ్చించి వీటిని నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి బంధువులకు ఉపయోగపడేలా సౌకర్యాలు కల్పించిన స్వచ్ఛంద ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టులు డా. రమణారావు, డా. శశికళ , జనరల్ మెడిసిన్ ఎం. సాయికిశోర్, ఆర్థోపెడిక్ డా. కౌషిక్, డా. స్పందన సిబ్బంది రామశేఖర్, నూకరాజు, ముత్తయ్య, బి.శేఖర్, సామరిటన్ స్వచ్ఛంద ప్రతినిధి రామ్ కుమార్, ఎస్ఎస్ అండ్ సి, ఈజడ్ఈ సాఫ్ట్వేర్ గ్రూపు టీం, సీఎస్ఆర్ సపోర్టింగ్ పార్టనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు తునిలో పవన్ కళ్యాణ్ పర్యటన

- తుని గొల్ల అప్పారావు సెంటర్లో ప్రసంగించనున్న పవన్
- పవన్ పర్యటనను విజయవంతం చేయాలని దేవు మధు వీరేష్ పిలుపు





**తుని,మేజర్న్యూస్ :** నేడు అనగా 5వ ఆదివారం జనసేన అధినేత పవన్కళ్యాణ్తునినియోజకవర్గంలోపర్యటిస్తారనికాకినాడ పార్లమెంటు జనసేన తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవ్ మధు వీరేష్ తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు హెలిపాడ్ వద్దకు చేరుకుంటారని, అక్కడనుండి బయలుదేరి సూరవరం నూకాలమ్మ తల్లి గుడి వద్దకు చేరుకుని అమ్మను దర్శించుకుం టారని, అనంతరం ర్యాలీగా బయలుదేరి తుని గొల్ల అప్పారావు సెంటర్లో ప్రసంగిస్తారని తెలిపారు. తునిలో పవన్ కళ్యాణ్ పర్యటనను జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు అధికసంఖ్యలో పాల్గొనివిజయవంతంచేయాలని పిలుపుని చ్చారు. కోటనందూరు మండలం, తుని మండలం, తొండంగి మండలాల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఉదయం 9 గంటల నుంచి ఆయా మండలాల పరిధిలో ర్యాలీగా బయలుదేరి తుని పట్టణంలో గల పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని, భోజనం విరామం అనంతరం అధినేత పవన్ కళ్యాణ్ వెంట జరిగే ర్యాలీలో పాల్గొనాలని కోరారు. పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేసేందుకు తుని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా చాలా ఉత్సాహంగా ఉన్నారని, తునిలో జనసేన బలహీనంగా ఉందని ఎవరో చెప్పిన మాటలకు సరియైన సమాధానం చెప్పే రోజు వచ్చిందని, నియోజవర్గంలో కూటమి యొక్క బలం ఏంటో, సత్తా ఏంటో తెలిపే రోజు అని, తునిలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగానే కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, తుని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్య ఇద్దరు అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా కాకినాడ పార్లమెంట్ జనసేన తుని నియోజకవర్గం ఇంచార్జ్ దేవు మధు వీరేష్ నియోజకవర్గ ప్రచార బాధ్యతలు చేపట్టిన నాటినుండి విస్తృతంగా పర్యటిస్తున్నారు. కూటమి క్యాడర్లో జోష్ నింపారని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు చెబుతున్నారు.

## జేకే సిటీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు వద్ద పింఛన్దారులకు మజ్జిగ కేంద్రం ఏర్పాటు




**చింతూరు, మేజర్ న్యూస్ :** మండుతున్న ఎండల్లో పింఛన్ కొరకు పండు టాకులు పడిగాపులు కాస్తున్న వేళ వారి బాధను చూసి తన వంతు సహాయంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎస్బిఐ బ్యాంకు వద్ద మజ్జిగ కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. బ్యాంకు మేనేజర్ రబ్బాని ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ రబ్బాని మాట్లాడుతూ పింఛన్ల కొరకు సుదూర ప్రాంతాల నుండి వృద్ధులు ప్రమాదకరమైన ఎండలో ప్రయాణించి బ్యాంకుకు వస్తున్న రని వేసవి తాపంతో పింఛన్దారులు అనారోగ్యం పాలు అవుతారని వడదెబ్బలకు గురవుతారని గ్రహించి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ తన జెకె సిటీ ట్రస్ట్ ద్వారా మజ్జిగ ఏర్పాటు చేసి వృద్ధులకు దాహార్తిని తీర్చి వడదెబ్బ నుండి కాపాడే ప్రయత్నం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు అజీజ్. రమణయ్య, షాజహాన్, రియాజ్ పాల్గొన్నారు.

## వైకాపాతోని రాష్ట్రం అభివృద్ధి

### -అలమండ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని అలమండ నాగేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ పిల్లలకు కార్పెట్ స్థాయి విద్య కావాలన్నా, పెన్షన్ దార్లకు ఒకటో తారీకు తెల్లవారుజామునే పెన్షన్ కావాలన్నా, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా, రైతులకు రైతు భరోసా అందించాలన్న, చేయూత, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో తిరిగి ప్రారంభం కావాలి అంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమవుతుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు నియోజకవర్గం వైకాపా అభ్యర్థిగా వరుపుల సుబ్బారావు కు తమ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించవలసిందిగా ఆయన కోరారు. ఆయన వెంట గత సంవత్సరం మెయిన్ రోడ్ లో షాపులు కోల్పోయిన 65 కుటుంబాలు, ఇటీవలే వరుపుల చొరవతో మెయిన్ రోడ్లో నూతనంగా నిర్మించుకున్న షాపులో యజమానులు ఆయన వెంట ఉన్నారు.

# మంచి ఆరోగ్యకరమైన జీవనం కోసం శారీరక వ్యాయామం తప్పనిసరి

### - డా. అడ్డాల




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రంగరాయ వైద్య కళాశాల లోని టెన్నీస్ మైదానంలో కాకినాడ ఐడిఎ మరియు కాకినాడ టెన్నీస్ అకాడమీ ఆధ్వర్యాన జాతీయ ఫిట్నెస్ దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే రెండవ శనివారం జరుపుకునే జాతీయ ఫిట్నెస్ దినోత్సవం ఆధునిక సమాజంలో శారీరక దృఢత్వంపై పెరుగుతున్న అవగాహన మరియు ప్రాముఖ్యతకు నిదర్శనంగా నిలుస్తుంది అని, శారీరక, భావోద్వేగ మరియు మానసిక దృఢత్వాన్ని సూచిస్తుంది అని, ఫిట్నెస్ యొక్క శారీరక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఇది మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది అని, అలాగే ఆందోళన మరియు నిరాశకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు. ప్రతిరోజు పెద్దలు కనీసం 150 నిమిషాల మితమైన-తీవ్రత శారీరక శ్రమ లేదా 75 నిమిషాల తీవ్రమైన శారీరక శ్రమలో పాల్గొనాలి అని, పిల్లలు ప్రతి రోజు కనీసం ఒక గంట మితమైన లేదా తీవ్రమైన శారీరక శ్రమలో పాల్గొనాలి అని, ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాల పాటు శారీరకంగా చురుకుగా ఉండాలని అన్నారు. మన ఆహార అలవాట్లలో చక్కెరను నివారించుట మరియు శక్తితో కూడిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచడం మంచిదని అన్నారు. వివిధ రకాల కూరగాయలు, చిరు ధాన్యాలు, పండ్లు, మొదలైన వాటితో ఆహారాన్ని సమతుల్యం చేసుకోవాలని తెలిపారు. కాకినాడ టెన్నీస్ అకాడమి కోచ్ పుప్పాల రామ్ కుమార్ మాట్లాడుతూ ఈ అకాడమిలో చాలా మంది బాలబాలికలు ప్రతిరోజూ ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు టెన్నీస్ క్రీడా శిక్షణతోపాటు గంట సేపు వ్యామమం చేయిస్తున్నామని, తద్వారా వీరందరికీ మంచి దేహ దారుఢ్యముతో పాటు మానసిక ఉల్లాసము లభిస్తున్నదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నెల రోజుల శిక్షణ తరగతుల ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా. నాగేంద్ర మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో ఎరుపు మాంసం మరియు ప్రాసెస్ చేసిన మాంసాల వినియోగాన్ని పరిమితం చేయడం, మద్య పానీయాలను, ధూమపానం మానివేయడం మన ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు, సహాయ కోచ్ లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
5 మే 2024


## చంద్రపాలెం గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం చంద్రపాలెం గ్రామానికి చెందిన పలువురు గున్నా బత్తుల చల్లారావు, దేగల సత్యనారాయణ, తలాటం అచ్యుతరామయ్య, దేగల మురళీకృష్ణ తలాటం చంటి ఆధ్వర్యంలో చంద్రపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జల్లి గంపల సాయిబాబు, తలటం త్రాసు, కొటికులపూడి జడ్జి, దేశి రెడ్డి వెంకన్న, గాదం సూరిబాబు, బొండా శ్రీను వైసిపి నుండి సుమారు 30మంది అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

# భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం భక్త జనంతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకుఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పిఠాపురంలో మున్సిపల్ చలివేంద్ర మాయాజాలం

- చలివేంద్రాల పేరుతో లక్షలు కొట్టేసేందుకు స్కెచ్
- ముచ్చటగా మూడు డబ్బాలు పెట్టి షో చేయడంపై అనుమానాలు

**( అలనాడు మహాభారతంలో మయుడు... ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు భ్రమింపజేసేలా మయసభను నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ మయసభ మహాద్భుత ఘట్టం పిఠాపురం మున్సిపల్ అధికారుల పుణ్యాన చలివేంద్రాల రూపంలో సాక్షాత్కారమయింది)**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆనాటి మయసభ నిర్మాణం భ్రమింప చేసేలా నీటికి బదులుగా ఇంద్ర నీలమణులు, పద్మ రాగ మణులతో ఎర్రని పద్మాలు, రజతాలతో తెల్లటి తామరలు, రాజహంసలు, చక్కని చేపలు, ముత్యాలతో తెల్లటి నురగలు, మరకతమణులతో నీటిలోని నాచును రూపొందించి అవి నిజమని భ్రమింప చేసేలా నిర్మించాడు. ఆనాటి మయసభను తలపించే మాయాజాలం నేడు పిఠాపురంలో మునిసిపల్ అధికారులు లక్షలు ఖర్చుచేసి నిర్వహిస్తున్న చలివేంద్రాల రూపంలో సాక్షాత్కారమైంది. అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించే ఉద్దేశంతో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు దాహార్తి తీర్చుకుందామని వెళ్లే ప్రజలను వెక్కిరిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన మంచినీరు ఉదయం పూట ఒక్క గంటకే ఖాళీ అవడం, చలివేంద్రాలు సాయంత్రం వరకు ఖాళీగా దర్శనం ఇవ్వడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చలివేంద్రాల నిర్వహణ తాటాకులతో చలువ పందిళ్లు వేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచినీరు అందించేందుకు సిబ్బందిని నియమించి నిర్వహించేవారు. గత కొద్ది సంవత్సరాలుగా తూ తూ మంత్రంగా చలివేంద్రాలు నిర్వహిస్తూ... లక్షల్లో బిల్లులు స్వాహా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారుల సైతం చూసి చూడనట్టు వదిలేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆనాటి మయసభను చలివేంద్రాల రూపంలో తమ కళ్ళకు కట్టినట్టు ప్రదర్శిస్తున్న మున్సిపల్ అధికారులకు పిఠాపురం ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. తాటాకులు దొరక్క పందిరి వేయలేదు...చలివేంద్రాల నిర్వహణ విషయమై మున్సిపల్ నీటి సరఫరా విభాగపు అధికారి నిమ్మకాయల శ్రీనివాసరావును వివరణ కోరగా... తాటాకులు దొరకలేదని అందుకే చలువ పందిరి వేయలేదని, చలివేంద్రాలు ఉదయం నుంచి సాయంకాలం వరకు కొనసాగుతున్నాయని తెలిపారు.




## ముచ్చిమిల్లి అపార్ట్మెంట్స్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించిన పోలీసులు

- పత్రాలు లేని 28 బైకులు, మద్యం స్వాధీనం





**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా బయట వ్యక్తుల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు రామచంద్రపురం ముచ్చిమిల్లిలో గల రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్ నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపర్ ఇండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.దొర రాజు రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ కే.సురేష్ బాబు, పామర్రు సబ్ ఇన్స్పెక్టర్ జానీ భాష, పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర బలగాల సహాయంతో శనివారం ఉదయం ముచ్చిమిల్లి అపార్ట్మెంట్స్‌లో శనివారం ఉదయం ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా మద్యం బాటిల్లు మరియు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 28 మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని డీఎస్పీ బి.రామకృష్ణ తెలిపారు. సదరు వాహనాల యజమానులు సరైన పత్రాలు తీసుకురావాలని లేని యెడల రికార్డు లేని మోటార్ సైకిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కొత్తగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు బయట నుంచి వచ్చి ఈ అపార్ట్మెంట్స్ నందు ఉంటున్నట్లయితే వారి వివరాలను తెలియపర్చాలని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ తెలిపారు.


## మీ ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు

- మేనిపెస్టోలోని ప్రతి పథకం పేదల అభివృద్ధి కోసమే
- ముువ్వా శ్రీనివాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీని గెలిపిస్తే మీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం చంద్రం పాలెం గ్రామంలో అరకు బీజేపీ ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రవేశపెట్టిన మేనిపెస్టో లో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, నిరుపేద కుటుంబాలకు పెద్ద పీట వేయడం జరిగింది అని, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మేనిపెస్టో ప్రకటించడం జరిగింది అని, కావున ప్రజలు అలోచించి ఓటు వెయ్యాలి అని, రంపచోడవరం కంచు కోటాలో ఈసారి టీడీపీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పలుపు లేటి రాంబాబు, పెద్దినేని వెంకటేశ్వరరావు, ఊకె ముత్తయ్య, తుర్రం సూర్యం, కోడి కాంతారావు, సుకురామ్, పలుపులేటి వెంకటేష్, ముువ్వా హరీష్, దేగల నరసింహారావు, అనుగోజ్ మురళి, వసంతరావు, అలవాల ముకేష్, దాడి రమేష్, ముత్యాలు రాసిబండి, ముువ్వా రాము, శీలం సాయి, సజ్జ రామకృష్ణ, గోడేటి మనోజ్, గోసుల వీర్రాజు, గోడేటి సందీప్, అలవాల శ్రీను, గద్దల నాగేంద్ర బాబు, అలవాల సాయి రామ్, అలవాల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపాలెంలో వాసంశెట్టి సుభాష్ ప్రచారం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం పల్లిపాలెం (యర్రగుంటపేట) లో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎన్.డి.ఏ. కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ గ్రామంలోని ప్రతి ఓటర్‌ను కలిసి తమ అమూల్యమైన ఓటు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జగనన్నను ఆశీర్వదించండి.. ఫ్యాన్ గుర్తు మరువకండి..

- ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మే 13న జరగనున్న ఎన్నికల్లో వైయస్సార్ సి పిపార్టీకి మద్దతిచ్చి జగనన్న ను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తును మరువకుండా ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అనంత బాబు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని జడ్డంగి, వట్టి గడ్డ, దూసర పాము, సూరంపాలెం గ్రామాలతో పాటు రాజవొమ్మంగి వారపు సంతలో రోడ్ షో ప్రసార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత బాబుమాట్లాడుతూ నేటి వైసిపి ప్రభుత్వం లో జగనన్న ప్రతి కుటుంబానికి మేలు చేశాడని ఒక్క రాజవొమ్మంగి మండలంలో గడిచిన ఐదేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు రూ 175 కోట్లు వారి ఖాతాల్లో ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండాజమ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో గిరిజనులకు వారు సాగు చేసుకున్న పోడు భూములకు పట్టాలు, అనేక గ్రామాల్లో రహదారి సదుపాయం, ప్రతి పేదవానికి మేమున్నాము అన్న భరోసా ఇచ్చి వారికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి మీ సహాయ సహకారాలు అందించి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని అందర్నీ పేరుపేరునా అభ్యర్థించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎంపీ తనుజ రాణి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, మహిళలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేమగిరి తోటలో గడపగడపకు మంత్రి సతీమణి....



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** పేద ,బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించే మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన సతీమణి వరలక్ష్మి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి తోటలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల గణపతి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేసిన వరలక్ష్మికి స్థానికులు హారతులు పట్టారు. ఎన్నికల మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేసిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వరలక్ష్మి తెలిపారు. నవరత్నాలతో పేదలు సేద తీరానని జగన్ సామ్రాజ్యాన్ని సుస్థిరం చేస్తే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. గడపగడపకు ప్రచారం కార్యక్రమంలో బీసీ నాయకులు పితాని శ్రీను,నరాల శ్రీను , గుబ్బల నాగర్జున , కట్టా జమిందార్,పితాని హరికృష్ణ , నరాల మోహన్ , వాసంశెట్టి రాజగోపాల్ , బైవరపు నాగేశ్వరరావు,అంసురి శ్రీను , కాకి శ్రీను , వాసంశెట్టి వెంకటేష్ , పిల్లి రాధ , ముస్కుడి వామనుమూర్తి, సత్యనారాయణ ,వైయస్సార్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు సీనియర్ నాయకులు విజయవంతంగా గడపగడపకి ప్రచారంలో పాల్గొన్నారు

## కానూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఎస్పీ అభ్యర్థి గుమ్మాపు చిత్రసేను



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో మే 4వ తేదీ శనివారం బీఎస్పీ నిడదవోలు అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రసేను మాట్లాడుతూ వైస్సార్సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను మోసం చేస్తున్నాయని ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడం మాని కేవలం ఓట్లు కోసం కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, వివిధ రాజకీయ పార్టీలు తాము ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లు అమలు చేసి ఉంటే ఈ దేశంలో గానీ, రాష్ట్రం లో గానీ పేదరికం ఉండదని చిత్రసేను అన్నారు ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వెన్నాపు సుధాకర్ జీడిగుంట వెంకటేశ్వరరావు మర్రి మహాలక్ష్మి గుడపాటి వెంకటేశ్వరరావు బత్తుల వెంకటరత్నం నల్లి రమేష్ తదితర నాయకులు బిఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలం గుర్తుపై ఓటు వేయండి

- ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి
- మహాలక్ష్మి, సనాతన



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి ఇండియా అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని నల్లవెల్లి మహాలక్ష్మి, నల్లమిల్లి సనాతన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని, పాలమూరు గ్రామంలో ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించగా, కుతుకులూరు గ్రామంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె నల్లమిల్లి సనాతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, సనాతనాలకు ఆయా గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు మద్దతుగా నిలిచి హారతులు పట్టారు. ఇంటింటి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుపాటి పురంధేశ్వరి, అసెంబ్లీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని, నియోజవర్గ అభివృద్ధి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకాక్ చర్మసౌందర్య శిక్షణ సదస్సులో పాల్గొన్న పద్మజారెడ్డి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆధ్వర్యంలో బ్యాంకాక్ మరియు థాయ్‌ల్యాండ్‌లో జరిగిన చర్మ సౌందర్య శిక్షణ సదస్సుకు సుభవి హెర్బల్ బ్యూటీపార్లర్ యజమాని కె.పద్మజారెడ్డి హాజరయ్యారు. అధునాతన శిక్షణ పొందారు. ఈ సందర్భంగా పలువురు పద్మజారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగన్‌ది పాలన కాదు... అధికార వ్యామోహం

- అతని పాలనపై అందరికీ అసంతృప్తి
- అభివృద్ధి లేదు... సంక్షేమమూ లేదు
- యువతకు ఉపాధి దూరం... మత్తు తోడు
- మరోసారి అవకాశం ఇస్తే... మన బతుకులు అధోగతే
- మార్గాని భరత్ రామ్ ఎక్కడ చదివాడో.. ఏం చదివాడో అతనికే తెలియదు
- ఎన్నికల అఫిడవిట్లో పేర్కొంది ఒకటి... మీడియాకు - ప్రజలకు చెప్పేది వేరొకటి
- 7వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని నాయకులు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేవలం అధికార వ్యామోహం కోసమే రాజకీయాల్లో వచ్చారు తప్పితే ప్రజలకు మేలు చేసేందుకు కాదని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 7వ డివిజన్‌లో మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయశేఖర్, మహిళ నాయకురాలు సయ్యద్ అప్సరి ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్ తదితరులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సదరు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పాలన, గడిచిన ఐదేళ్ల జగన్ పాలనను ప్రజలకు ఆయన వివరించి, త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా చాలా అసంతృప్తిగా ఉన్నారని, మరో మారు అతనికి అధికారం ఇస్తే మన బతుకులు చిద్రం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కేవలం అధికార వ్యామోహంతోనే రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రాన్ని లూఠీ చేశారని మండిపడ్డారు. సంక్షేమం అంటూ మనందరినీ సంక్షోభంలోకి నెట్టేశారని విమర్శించారు. నిజంగా సంక్షేమ పాలన అందించి ఉంటే ఈ రోజు జగన్ మోహన్‌రెడ్డి సిద్ధం అంటూ బస్సు యాత్రలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రజలు ఆయనకు మళ్లీ ఒక సారి అవకాశం ఇచ్చి ఉండే వారని పేర్కొన్నారు. అసహనం, అసంతృప్తితో ఉన్న ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరని గ్రహించిన జగన్ బస్సు యాత్రలు చేసి ఓట్లు అడ్డుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. ఐదేళ్ల పాలనలో 20 ఏళ్ల రాష్ట్రాభివృద్ధి వెనక్కి లాగేశారని దుయ్యబట్టారు. సంక్షేమం అంటూ ప్రజల చేతికి 10 రూపాయలు ఇచ్చి దొడ్డి దారిన 100 రూపాయలు బలవంతంగా లాగేసుకున్నారని విమర్శించారు. జగన్ పాలనలో ఉపాధి లేక యువత పెడదారి పట్టారని, రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చేశారని, దేశంలో గంజాయి, డ్రగ్స్ కేసులు ఎక్కడ నమోద్కెనా దాని మూలాలు మాత్రం మన రాష్ట్రంలోనే కనిపించే విధంగా రాష్ట్రాన్ని జగన్ దిగజార్చారని మండిపడ్డారు. విద్యుత్ బిల్లులు, నిత్యవసర వస్తువుల ధరలు ఎన్నడూ లేని విధంగా పెంచేసి సామాన్యులను ఇబ్బందుకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తపై పన్ను వేసి చెత్త పాలన జగన్ సాగించాడని, అటువంటి పాలన మనకు మళ్లీ అవసరం లేదన్నారు. విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి ఈసారి ఎన్నికల్లో సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే కూటమి అభ్యర్థులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని విజ్ఞప్తి చేశారు.

## తీపర్రులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు

-అడుగు అడుగున బ్రహ్మరథం పట్టిన తీపర్రు గ్రామస్తులు

-భారీ గజమాలలు భారీ కేక్ కటింగ్ తో పండుగ వాతావరణం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం తీపరు గ్రామంలో మే 4వ తేదీ శనివారం తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం పార్టీల సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ లఆధ్వర్యంలో గ్రామంలో ప్రజా జన చైతన్య ఎన్నికల ప్రచార రథయాత్ర కార్యక్రమం కిక్కిరిసిన జన సందోహం మధ్య భారీగా జరిగింది. తీపర్రు గ్రామస్తులు ఈ యాత్రకు ఇంటింటి ప్రచారానికి అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. గ్రామంలో అడుగుపెట్టిన మొదలు భారీ గజమాలతో పూల జల్లులతో గ్రామస్తులు వారికి స్వాగతం పలికారు. తీపర్రు గ్రామంలో మహిళలు యువత గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును నాయకులు ముగ్గురు కలిసి కట్ చేశారు. జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా జన చైతన్య రథయాత్ర ఏర్పాట్లు ఇంటింటికి ప్రచార కార్యక్రమం ఏర్పాట్లు అద్భుతమైన రీతిలో జరిగాయి. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలుగా దగ్గుబాటి పురందరేశ్వరి కి కమలం గుర్తుపై ఒక ఓటు వేసి గెలిపించాలని నిడదవోలు శాసనసభ అభ్యర్థిగా కందుల దుర్గేష్ కు గాజు గ్లాస్ గుర్తుపై ఒక ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు అతికాల శ్రీను జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ తెదేపా నాయకులు కంటిపూడి సూర్యనారాయణ జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ లతోపాటు మండల స్థాయి జిల్లా స్థాయి గ్రామస్థాయి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు యువత పాల్గొన్నారు.

# అందరి సంక్షేమమే లక్ష్యం

-భారతదేశ లౌకికవాదానికి కట్టుబడి పని చేస్తా

-ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన ప్రకారం భారతదేశ లౌకిక వాదానికి కట్టుబడి పని చేస్తానని, అందరి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి గ్రామంలో ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో అనపర్తి నియోజకవర్గం ఎస్సీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి లేనిపోని ఆరోపణ చేస్తున్నారని, వైసీపీ దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, క్రైస్తవులకు అపోహవ వద్దని క్రైస్తవులకు అండగా ఉంటామని అన్నారు. నన్ను అభ్యర్థిత్వం నుండి తప్పించడానికి వైసిపి చేసిన కుట్రలు ఫలించలేదని, అనుకుని పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, జనసేన, బిజెపి పార్టీ నాయకుల సూచనల మేరకు బిజెపి అభ్యర్థిగా పొడి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ రోజున నియోజకవర్గంలోని దళితులందరూ నాకుఅండగా నిలిచారని, రానున్న ఎన్నికల్లో నా విజయం తద్యమని తెలుసుకున్న వైసీపీ నాయకులు నా నుండి క్రైస్తవులను, దళితులను దూరం చేయాలని నేను పోనీ ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం ప్రచారం చేస్తున్నారని అన్నారు. టిడిపి ఆవిర్భావం తర్వాత 82-89 మధ్యకాలంలోను తర్వాత 1994-2004 మధ్యకాలంలోను తిరిగి 2014 లోను బిజెపితో పొత్తు పెట్టుకునే ఎన్నికలకు వెళ్లడం జరిగిందని, బిజెపితో టిడిపి కలసి వెళ్ళిన ఏ సందర్భంలోనూ మన రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగిన పరిస్థితులు లేవని అన్నారు. 2019-24 వైసిపి హయాంలో దళితులపై ఎన్నిసార్లు దాడులుజరిగాయో గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత అయిదు దశబ్దాలుగా మా కుటుంబం కులాలకు, మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమే కృషి చేయడం జరిగిందని, నా హయాంలో అనేక చర్చిలను అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. భారత దేశ లౌకిక విధానానికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని, వైసిపి చేస్తున్న దుష్ప్రచారాలను ఎవరూ నమ్మాల్సిన పనిలేదని అన్నారు. రామన్న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కె.ఎస్. జవహర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా,అనపర్తి నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు మోకా ఆనంద్ సాగర్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం దళిత నాయకులు క్రైస్తవులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి ప్రజల నుంచి విశేష స్పందన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వైసీపీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు దవులూరి సుబ్బారావు,దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ పేర్కొన్నారు. వైసీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దాపురం నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న దవులూరి దొరబాబు కు మద్దతుగా సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దవులూరి సుబ్బారావు మాట్లాడుతూ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కచ్చితంగా వైసీపీ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కొప్పిరెడ్డి రాధాకృష్ణ, అత్తిలి సీతారామ స్వామి, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరీ లక్ష్మీనారాయణ,సేపేనీ రూప తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఏఎస్సై మృతి



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పీవీ నాగేశ్వరావు గుండె పోటుతో మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఆకస్మికంగా అనారోగ్యానికి గురికావడంతో చింతూరు ఎస్సై శ్రీనివాసరావు వెంటనే రాజమండ్రిలో ఉన్న బొల్లినేని ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు మరణించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఈయన ఏడుగురాళ్లపల్లి అవుట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా ఈ విషాదకర ఘటన జరిగినట్లుగా ఎస్సై తెలిపారు.

# రాజమండ్రికి గత వైభవం తీసుకువస్తా

**-పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తా**

**-24 గంటలూ మంచినీటి సౌకర్యం కల్పిస్తాను**

**-నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటాను**

**-ఎన్నికల ప్రచారంలో ఎంపీ మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గత మెంతో ఘన కీర్తి గల రాజమహేంద్రవరానికి పూర్వ వైభవాన్ని తీసుకు వస్తానని, సిటీ ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ హామీ ఇచ్చారు. శనివారం నగరంలోని 10వ వార్డు మోరంపూడి జంక్షన్ వద్ద నుంచి వీఎల్ పురం జంక్షన్ వరకు 'గడప గడపకూ..' ఎన్నికల ప్రచారాన్ని ఆ వార్డు ఇన్చార్జి ఆరే చిన్ని ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే 11వ వార్డు ఇన్చార్జి కర్రి సతీష్, గణేష్ ఆధ్వర్యంలో వీఎల్ పురం జంక్షన్ వద్ద నుంచి జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహం వీధి వరకూ ఇంటింటికీ వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇదే విధంగా 3, 4, 5 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఎంపీ భరత్ కు ఆయా వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎంపీగా రాజమండ్రి నగరంలో చేసిన అభివృద్ధిని వివరించారు. గత టీడీపీ ఎంపీ మురళీమోహన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అప్పుడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని, టీడీపీ ఎన్డీఏతో అంటకాగిందని..అటువంటప్పుడు రాజమండ్రి నగరానికి కేంద్ర నిధులు తీసుకువచ్చి బ్రహ్మాండమైన అభివృద్ధి చేయవచ్చునని, కానీ నగరాన్ని నిర్లక్ష్యంగా వదిలేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎంపీగా నేను అభివృద్ధి చేస్తుంటే టీడీపీ నేతలు కడుపుమంటతో లేనిపోని విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. అమ్మ పెట్టానివ్వదు..అడుక్కు తినానివ్వదు అన్నట్టు వారు చేయలేరు..అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవడం టీడీపీకి తెలిసింది అదేనని అన్నారు. ప్రతీ అభివృద్ధి పనినీ అడ్డుకోవడానికి రకరకాలుగా ప్రయత్నించారని, వాటన్నిటినీ సమర్ధవంతంగా తిప్పికొట్టి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్ని వందల కోట్లు తీసుకొచ్చి విమానాశ్రయం, రైల్వే స్టేషను, మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, రాజమండ్రి లోక్‌సభ పరిధిలోగల జాతీయ రహదారుల అభివృద్ధి.. ఇలా ఎన్నో చేసి చూపానన్నారు. అలాగే నగరంలో కంబాల చెరువు పార్కు, గ్లో గార్డెన్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో రాజమండ్రిలో తప్పిస్తే మరెక్కడా లేవన్నారు. గ్లో గార్డెన్ ఇండియాలో మొదటిదిగా గుజరాత్ రాష్ట్రంలోను, ఆ తరువాత మన రాజమండ్రిలోనే రెండవ అతి పెద్దదని చెప్పారు. హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్, పుష్కర్ ప్లాజా, యాంపీ థియేటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కేవలం రెండే రెండు సంవత్సరాలలో చేసి చూపానన్నారు. మరి 5 ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికారం ఇస్తే రాజమండ్రి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో విశ్వ నగరంగా గుర్తించేలా చేయాలన్నదే నా సంకల్పం అన్నారు. 2014లో టీడీపీ ఎంపీ మురళీమోహన్ రాజమండ్రి నగరానికి చేసిందేమీ లేదన్నారు. గెలిచిన తరువాత కనీసం ప్రజలకు కృతజ్ఞతలు కూడా చెప్పకుండా హైదరాబాదు, ఢిల్లీలో తన వ్యక్తిగత కార్యకలాపాలు, వ్యాపారాలు చూసుకున్నారని విమర్శించారు. ఆ తరువాత 2019 ఎన్నికలలో సిటీ టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన సోదరి భవానీ నగరానికి ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. కనీసం ప్రజా సమస్యలు వినేందుకు కూడా నగరంలో పర్యటించిన సందర్భాలు కూడా లేవన్నారు. హైదరాబాదులో మకాం పెట్టారన్నారు. తమ ప్రతినిధిగా ఎన్నుకున్నది అధికారాన్ని అనుభవించడానికి కాదని, నగరాన్నీ, ప్రజా సమస్యలు పట్టించుకుని తీరుస్తారనే ఒక నమ్మకంతో గెలిపిస్తే..ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. నగరానికి పదేళ్ళు అభివృద్ధి కుంటుపర్చారని అన్నారు. రాజమండ్రి నగరంలో ఆదిరెడ్డి కుటుంబం మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఏకంగా 16 సంవత్సరాలు అధికారంలో ఉండి నగరాభివృద్ధిని నీరుగార్చారని ఎంపీ భరత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పుడు అదే ఆదిరెడ్డి కుటుంబం నుంచి సిటింగ్ ఎమ్మెల్యే భర్త టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తూ ప్రజల వద్దకు కల్లబొల్లి మాటలతో ఓట్లను అభ్యర్థిస్తున్నాడని, ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. ముందు 16 ఏళ్ళపాటు అధికారం వెలగబెట్టిన మీ కుటుంబ సభ్యులు నగరానికి, ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు అడగాలంటే అర్హత ఉండాలన్నారు. ఆ అర్హత ఆదిరెడ్డి కుటుంబానికి లేనే లేదన్నారు. ఉందంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు అధికారాన్ని అనుభవించి, ప్రజలను మోసం చేసిన ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు వస్తే నేను సిద్ధమే అన్నారు. మాయ మాటలతో, అబద్ధాలతో అవసరం కోసం ప్రజల వద్దకు వచ్చే నాయకులను నమ్మవద్దన్నారు. ఎంపీగా నేను ఏమి చేశానో చెబుతున్నాను.. ఇంకా రాబోయే కాలంలో ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే ఏమి చేస్తానో వివరిస్తున్నాను అన్నారు. ప్రజలు నన్ను విశ్వసించారు..నేను చేసిన అభివృద్ధి పనులపై పూర్తి సంతృప్తి, సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ప్రతీ వార్డులో అఖండ స్వాగతం పలుకుతూ, ఆడపడుచులు హారతులు పడుతూ, యువత చూపిస్తున్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఒక ప్రజాప్రతినిధిగా నూటికి నూరు మార్కులు ఎంపీగా విజయం సాధించినట్లు భావిస్తున్నాను అన్నారు. ప్రజా విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సిటీ ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే నగర రూపురేఖలు మారుస్తా అన్నారు. నిరుద్యోగ సమస్యకు చెక్ పెడతానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు.

## కూటమి మేనిఫెస్టో పూర్తిగా అమలు చేస్తాం

- పవన్ లాంటి వ్యక్తిని ప్రజలందరూ గెలిపించుకోవాలి
- జనసేన నాయకులు కొణిదల నాగబాబు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కూటమి మేనిఫెస్టో పూర్తిగా అమలవుతుందని, పవన్ కళ్యాణ్ లాంటి మంచి వ్యక్తిని పిఠాపురం ప్రజలు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్ వర్మతో కలిసి పిఠాపురం మండలంలోని బి.కొత్తూరు, పి.తిమ్మాపురం, పి.రాయవరం, రాపర్తి, బోగాపురం మరియు బి.ప్రత్తిపాడు గ్రామాలలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తారని తెలిపారు. కూటమి మ్యానిఫెస్టో చూడగానే ఫ్యాన్ కి రెక్కలు విరిగిపోయాయని విమర్శించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు సొంత డబ్బులు వెచ్చించి డబ్బులు సహాయం చేయడం జరిగిందని, అటువంటి మంచి వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు. మాజీ మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ... పిఠాపురం ప్రజానీకం మొత్తం అందరూ కూడా కూటమి గెలుపుకు కృషి చేసి రాష్ట్రంలో చంద్రబాబును, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని, రెండు ఓట్లు గ్లాసు గుర్తుకు వేసి పవన్ కళ్యాణ్ ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే, పురుషోత్తపట్నం ఇస్తామని, సుద్దగడ్డ కొండకాలువ (ఏలేరు ఆధునికరణ) పూర్తీ చేస్తామని, ఈ రెండింటిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల విడుదల చేసిన కూటమి మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష లాంటిదని, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించబోతున్నారని, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పేరు మార్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మీ కుటుంబ సభ్యులతోనే ఓట్లు వేయించలేని మీరు, ఇక పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఓట్లు ఎలా వేయిస్తారని ప్రశ్నించారు. ఈ రోడ్ షో పిఠాపురం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కృష్ణంరాజు, అధిక సంఖ్యలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమిని గెలిపించండి

**– ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు**





**అమలాపురం/ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** అంధకారంలో కూరుకుపోయిన రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, వైసీపీ దోపిడీ పాలన పోయి మోసం లేని ప్రజా సంక్షేమ పాలన కోసం రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం టౌన్ 20 వ వార్డ్, గేదెల్లంక, కొమానపల్లి, అన్నంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి సంక్షేమ పథకాలు ఇంటింటికి ఇస్తున్నామన్న ఈ మోసకారి ముఖ్యమంత్రి జగన్ మాటలు మరోసారి నమ్మితే మనల్ని మనం మోసం చేసుకున్నట్లే అవుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీల నేతృత్వంలోని ఉమ్మడి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతీ ఇంట్లో సంతృప్తికరమైన లబ్ధి పొందగలుగుతారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా హెూం ఓటింగ్ ప్రక్రియ..

**–జిల్లా నేటి నుంచి వృద్దులు, దివ్యంగులకు హెూం ఓటింగ్..**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో హెూం ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అన్నారు. శనివారం పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి పెద్దాపురం అర్బన్ మరిడమ్మ గుడి దగ్గర ఉన్న గోలి మంగయమ్మ (103) శాతధిక వృద్ధురాలు హెూం ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ఎన్నికల అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు- 2024 నిర్వాహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు హెూం ఓటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. హెూం ఓటింగ్‌కు సంబంధించి 85 ఏళ్ల వయసు కలిగిన వృద్దులు, 40 శాతం పైగా అంగవైకం కలిగిన దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం హెూం ఓటింగ్ విధానంలో ఓటు వేసే సదుపాయం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలలో మొత్తం 621 మంది ఈ విధానంలో ఓటు వేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పెద్దాపురం నియోజకవర్గంలో మొత్తం 155 మందిని హెూం ఓటింగ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు. అనంతరం పెద్దాపురం లూథరన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన పీవో, ఏపీవోలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం పెద్దాపురం మహారాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈవీఎం, వీవీప్యాట్స్ కమిషినింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జే.సీతారామారావు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్నారైలు

**-కరోనా సమయంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రోగులకు సేవలు ప్రశంసనీయం**

**-ఎన్ఆర్ఐలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న ఎన్నారైలు శనివారం రాజమండ్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్ లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశానికి రాష్ట్ర ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ స్వాగతం పలికారు. ఎన్నారై బృందానికి జిల్లాలో సీనియర్ నాయకులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి సమన్వయం చేశారు. పార్లమెంటు జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాలను కలుసుకుంటూ ఈ ఎన్నారై బృందం వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని ప్రచారం నిర్వహించింది. లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ తగరం సురేష్ బాబు బృందం వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రోగులకు అందించిన వైద్య సేవలు విదేశాల్లో ఉన్న తమకు తెలుసునని అన్నారు. ఆయన అందించిన సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా సీటు కేటాయించారని అన్నారు. సేవా భావం కలిగిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం బస్సు యాత్రకు జండా ఊపి అక్కడి నుంచి మళ్లీ పునః ప్రారంభించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను కలిసిన ఎన్నారై లలో కార్తీక్ ఎల్లాప్రగడ, భావిగడ్డ బ్రహ్మానందరెడ్డి, సారధి రెడ్డి వంగా, వినోద్ పేరూరి, కిషోర్ యాదవ్ తనిమికి, కుమారస్వామి, కామేష్ తాతపూడి తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు టిడిపి, జనసేన, బిజెపి, కూటమి నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలి

**-కూటమి నాయకుల కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో జ్యోతుల నెహ్రూ, తంగేళ్ల ఉదయ శ్రీనివాస్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తల విస్తృతస్థాయి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటు కూటమి అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ తదితరులు హాజరై మే 13న జరగబోయే ఎన్నికలకు మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు మరొక వారం రోజుల్లోనే వస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త డమ్మీ ఈవీఎం మిషన్ల ద్వారా జగ్గంపేట నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతుల నెహ్రూ కు రెండో నెంబర్ లో ఉన్న సైకిల్ గుర్తుకు కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు 9వ నెంబర్ లో ఉన్న గాజు గ్లాస్ గుర్తు పైన ఓట్లు వేయించే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి ఒక్కరు కూడా వ్యతిరేకత చూపిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ వారం రోజులు ప్రతి ఒక్కరు కూడా కష్టపడి పనిచేసి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని సర్పంచ్లుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా గెలిచి ఈరోజు ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని నాయకత్వం కూడా ఎక్కడా లభించలేదని రేపు రాబోయే ప్రభుత్వంలో మళ్లీ నాయకులు ప్రతి ఒక్కరికి పని చేసే విధంగా అవకాశం కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులను జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ కామినేని జయశ్రీ, దాసరి తమ్మన్న దొర, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, సూరంపాలెం బాలు, బోదిరెడ్ల శ్రీనివాస్, నాలుగు మండలాల టిడిపి జనసేన బిజెపి అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లారీ, టాక్సీ యూనియన్‌ల మద్దతు కోరిన కూటమి

**-ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధిలో లారీ ఓనర్స్ అసోసియేషన్, టాక్సీ స్థాండ్, అన్ని ఆటో యూనియన్ల నాయకులను తెదేపా కూటమి కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చిన్న రాజప్పలు కలిసి వారి మద్దతును కోరారు. తొలుత స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు నాయకులు పూల మాలలతో ఘనంగాసత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా యూనియన్ సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వారిని గెలిపించే విధంగా కృషి చేయాలని వారు కోరారు. మీ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, తర్వాత రైల్వే స్టేషన్ టాక్సీ స్టాండ్ వర్కర్స్, ఓనర్స్ తో సమావేశమై విజయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ లో ఉన్న ఆటో స్టాండ్, యతి ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, రింగ్ సెంటర్ వద్ద ఉన్న ఆటో స్టాండ్, పాత విద్యుత్ ఆఫీస్ సమీపంలో ఉన్న వ్యాన్ స్టాండ్, రైల్వే క్వార్టర్స్ లో నివసిస్తున్న వారిని కలిసి వారిని పూర్తి మద్దతు కోరి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి( బాబు), పట్టణ తెదేపా అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, వర్రే రవి, శెట్టి బత్తుల దుర్గ, సిద్ది రెడ్డి సూరిబాబు, మళ్లీ రెడ్డి దుర్గాప్రసాద్,నక్క జానకి రామయ్య, నక్క శ్రీనివాస్, వల్లూరి దొరబాబు, వల్లూరు గాంధీ, నిమ్మకాయల కిరణ్, ఎండి సైపుల్ల, ఎండి అబీబుల్లా, యువ నాయకులు తాతపూడి పవన్ కుమార్,లారీ యూనియన్ ప్రెసిడెంట్ ప్రసాద్,మాజీ లారీ యూనియన్ ప్రెసిడెంట్ తెదేపా నాయకులు ముత్యం రాజబాబు, గోలి దొరబాబు, జనసేన నాయకులు, సరోజ వాసు, బిక్కిన రాజశేఖర్, మంచెం సాయి, జనసేన, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రూ.3.28 లక్షలు శృంగార వల్లభ స్వామి ఆదాయం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,60,620/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.51,045/–లు, కేశఖండన ద్వారా రూ.11,720/–, తులాభారం ద్వారా రూ.350/–, శ్రీ స్వామి వార్కి కానుక ద్వారా రూ.5,120/– వెరశి రూ.3,28,855/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు క్యూలైన్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్చంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జె.నివాస్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో శనివారం స్థానిక లూథరన్ హైస్కూల్‌లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వో మరియు ఆర్డీఓ సీతారామారావు అధ్యక్షతన లూథరన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. పటిష్ఠ భద్రత మధ్య సార్వత్రిక ఎన్నికలను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని కలెక్టర్ జె.నివాస్ ఆదేశించారు. ఆయన వెంట ఆర్వో తదితరులు ఉన్నారు.

## వైసిపి కండువా కప్పుకున్న చామంతి శ్రీనివాస్ మళ్లీ టిడిపిలో చేరిక



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వేలంక గ్రామానికి చెందిన చామంతి శ్రీను బలవంతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు కండువా వేయడంతో మళ్లీ దాన్ని నిరసిస్తూ ఈరోజు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి కేఎస్ జవహర్ చేతుల మీదుగా టిడిపి కండువా కప్పుకుని తెలుగు దేశం పార్టీలో కొనసాగుతానని రేపు రాబోయే ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూ గారిని సైకిల్ గుర్తు పైన, ఉదయ శ్రీనివాస్ ని గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్‌వి ఎస్ అప్పలరాజు, ఇంటి తమాజీ పాల్గొన్నారు.